# ఒక దీపం వెలిగింది

## వికలాంగుల జీవన పథం



అలపర్తి పిచ్చయ్య చౌదరి

# ఒక దీపం వెలిగించింది

## వికలాంగుల జీవనపథం

అలపర్తి పిచ్చయ్యచౌదరి



కవిత మెమోరియల్ పబ్లికేషన్స్
42/169, జయనగర్ కాలనీ, కడప - 516 002

# 'ఒక దీపం వెలిగింది'

కవిత మెమోరియల్ పబ్లికేషన్స్‌- ప్రచురణ నెం.4

మొదటి ముద్రణ : జనవరి, 2012

హక్కులు : రచయితవి

**ముద్రణ:**

విజయవాణి ప్రింటర్స్‌, చౌడేపల్లి- 517 257
చిత్తూరు జిల్లా, ఆంధ్రప్రదేశ్‌

ప్రతులకు :

**ఎ. పిచ్చయ్యచౌదరి**
జాయింట్‌ సెక్రటరీ, రిటైర్డు
ఇంటర్‌ విద్యామండలి, ఆంధ్రప్రదేశ్‌
42/169, జయనగర్‌కాలనీ, కడప - 516 002
వై.యస్‌.ఆర్‌.జిల్లా.
ఫోన్ :08562-253734.

**శ్రీ అబ్బిగారి రాజేంద్రప్రసాద్‌**
నందలూరు కథానిలయం,
నందలూరు, వై.యస్‌.ఆర్‌.జిల్లా.

**విశాలాంధ్ర పబ్లిషింగ్‌హౌస్‌,**
హెడ్‌ఆఫీసు, బ్యాంక్‌ స్ట్రీట్‌,
హైద్రాబాద్‌ - 500 003
మరియు అన్ని బ్రాంచిలలో

**నవోదయ బుక్‌ హౌస్‌**
కాచిగూడ, హైద్రాబాద్‌ - 500 027

మూల్యం : **రూ. 80/-**
$ 5

# అంకితం



అనాధలకు, రోగగ్రస్తులకు, బాధాతప్త జీవులకు

'జీవనజ్యోతి'

**మదర్‌థెరిసాకు**

స్మృతిచిహ్నంగా....

– అలపర్తి పిచ్చయ్యచౌదరి

# 'ఒక దీపం వెలిగింది'

వికలాంగుల జీవనపథం

ఇందులో....


1. ప్రత్యేక అవసరాలు, శ్రద్ధ తీసుకోవలసిన బిడ్డలు- శారీరక వైకల్యం
2. బిడ్డల పెంపకం - తల్లితండ్రుల మానసిక పరిస్థితి
3. అంధత్వం - వెలుగుబాట
4. మానసిక వైకల్యం - మనోవేదన
5. వికలాంగుల జీవనహేల
6. అంతరంగం - ఆత్మీయతానుబంధం
7. సమస్యల తీవ్రత - అవరోధాలు - పరిష్కారాలు
8. విజయగాధలు - స్ఫూర్తిప్రదాతలు
9. ఒక దీపం వెలిగింది
10. ఒక మహిళ - ఒక శక్తి
11. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ జి.ఓ.లు- వికలాంగుల సంక్షేమం
12. సాంకేతిక పదాలు - వివరణ


కవిత మానవజాతికి జీవన భవిత



# నామాట – నా అంతరంగం

"కడప గడపలో జీవన మధురిమలు", "జీవనబంధం", "యువతా మీ దారి ఎటువైపు" పుస్తకాలద్వారా నా అంతరంగ మధనాన్ని, జీవనబంధాలను, యువతీ యువకుల వ్యక్తిత్వం, విజయాలు సంతోషం అనే అంశాల పరిశీలన, వివరించే ప్రయత్నం చేశాను.

ప్రత్యేక అవసరాలున్న బిడ్డలు (Children with special needs), సామర్థ్య లోపం ఉన్న అవయవాలతో ఇబ్బందులు పడేవారు (Disabled people), శారీరక వికలాంగులు, శారీరక, మానసిక రుగ్మతలతో బాధపడేవారి జీవన రేఖలను పరిశీలించి, తల్లితండ్రులు, కుటుంబసభ్యులు, ఆ బిడ్డల పట్ల చూపే అభిమానం, ప్రేమ, సంరక్షణా విధానం గురించి సవివరంగా రాయాలనే నా ఆలోచనలకు మూలం సోదరి డా॥ డి. విమల. సహఅధ్యాపకురాలిగా ఆమెతో ఉన్న పరిచయం, పరిశీలనలో శారీరక వైకల్యం, విజయాలకు వ్యక్తిత్వ వికాసానికి, సంతోషానికి అడ్డురావని అర్థమయింది. నావద్ద ఇంగ్లీషు లెక్చరర్‌గా పనిచేసిన శ్రీ విశ్వనాథ్ కనులు లేకపోయినా వ్యక్తిత్వం, సుగుణాలతో, ఆదర్శవ్యక్తిగా, ఉత్తమ ఉపాధ్యాయుడుగా గుర్తింపు పొందిన సంస్కార వంతులు. ఆయన వ్యక్తిత్వము నన్ను మరింత దగ్గరకు చేర్చింది.

మరో అంధుడైయిన లెక్చరర్ శ్రీ కృష్ణమూర్తితో అనుబంధం, సహచర్యం, అంధులపాఠశాల(కడప) సాంబశివుడు అనే ఉపాధ్యాయుడు నా పుస్తక రచనకు ప్రేరకులయ్యారు.

ప్రత్యేక అవసరాలున్న బిడ్డల, తల్లితండ్రుల జీవనపోరాటం, ఆకాంక్షలు, సమస్యలు అందరికి తెలియజేయాలని సామాజిక ప్రయోజనం ఆశించి రాసిన నా ఈ 'ఒక దీపం వెలిగింది' - వికలాంగుల జీవనపథం.

ఇటువంటి బిడ్డల, వ్యక్తుల సంక్షేమంకొరకు నిర్వహించబడే సేవా సంస్థలు కృషిని అందరూ సమర్థించాలని ఆ దిశలో ప్రేరణ కలిగించడానికి ఈ రచన ఉపయోగపడాలని నా ఆకాంక్ష.

ఈ పుస్తకంలో వికలాంగుల జీవనచిత్రాన్ని, తల్లితండ్రుల మానసిక పరిస్థితి, సమాజం వారిపట్ల వ్యవహరించవలసిన తీరు, విజయగాథలు, అంధుల ఆశాజ్యోతి బ్రెయిల్, హెలెన్‌కెల్లర్ వంటి విశిష్ట వ్యక్తుల జీవనరేఖలు, వివిధ రకాల వైకల్యాలతో బాధపడేవారు, ముఖ్యంగా అంధులు, మానసిక శారీరక వైకల్యం గలవారి గురించి సవివరంగా తెలియపరచడానికి ప్రయత్నించాను. అమెరికా దేశానికి గత 4 సంవత్సరాలుగా నా పర్యటనలు, పరిశీలన రచనా వికాసానికి, సమాచార సేకరణకు విశేషంగా తోడ్పడింది. గ్రంథాలయాలకు తీసుకువెళ్ళి ఈ రచనకు సహకరించిన డెట్రాయిట్ తెలుగు అసోసియేషన్ అధ్యక్షులు - 2011 శ్రీ పెద్దిబోయిన జోగేశ్వరరావు గారికి సర్వదా కృతజ్ఞుడను.

జీవితాలను తడుముతూ సమస్యల పరిష్కారానికి దోహదపడే ఆలోచనలతో, సామాజిక జీవితాన్ని ప్రతిబింబిస్తూ స్త్రీలు, పిల్లలు, తల్లితండ్రులు, వృద్ధులు, సామాజిక రుగ్మతలు, మూఢాచారాలు వంటి సాంఘిక సమస్యలను విద్యాలయాలు, సేవ, సంస్కృతి, యువతీయువకుల జీవనశైలి, జీవనబంధాలు గురించి అవగాహన పెంచేవిధంగా నా రచనలుండాలనే నా కోరికకు పాఠకుల ఆదరణ ప్రేరణగా నిలుస్తుందనేది నా అభిప్రాయం.

ఈ పుస్తకాన్ని సర్వాంగసుందరంగా తీర్చిదిద్ది, ముద్రణలో సహకరిస్తూ, నా పుస్తకాలకు సరిక్రొత్త రూపాన్నిస్తున్న విజయవాణి ప్రింటర్స్, చౌడేపల్లి, చిత్తూరు అధినేతలు, సిబ్బంది, ముద్రణాకార్యక్రమంలో పాల్గొన్నవారందరికి నా ప్రత్యేక అభినందనలు.

**- అలపర్తి పిచ్చయ్యచౌదరి.**

## ప్రత్యేక అవసరాలు, శ్రద్ధ తీసుకోవలసిన బిడ్డలు - శారీరక వైకల్యం

**అ**నంత జీవనప్రవంతిలో సృష్టి ప్రారంభమయినప్పటినుండి మానవ జీవితాలలో ప్రపంచాన్ని తెలుసుకోవాలనే ఆసక్తి పెరుగుతూనే ఉంది. తల్లి గర్భంనుండి బయటికి వచ్చిననాటినుండి బిడ్డ ప్రతి కదలిక, ఎదుగుదల, ప్రవర్తన, ఆలోచనలు, తెలుసుకోవాలనే జిజ్ఞాస క్రమంగా వ్యక్తిత్వవికాసానికి దారితీస్తుంది. మనిషి జీవితకాలంలో అనుభవాల సారమే జీవితం. సమాజంలో మనిషి మనుగడ సాగించినంతవరకు తప్పని జీవనబంధాలు, మానవతా సంబంధాలు, కష్టసుఖాలు, ఆత్మీయతలు, అనురాగాలు, ప్రేమైక జీవనం జీవితానికి అర్థాన్ని, పరమార్థానిస్తాయి.

ప్రకృతి అందాలకు పరవశించడం, జీవనబంధాలకు అనుబంధాలకు స్పందించడం, తల్లిదండ్రుల ప్రేమ, ఆత్మీయుల రాగబంధాలు, గృహలక్ష్మి సహచర భాగ్యం, బిడ్డల పెంపకంవంటి అద్భుతమైన అనుభవాలుంటాయి. విజయాలు సాధిస్తూ వ్యక్తిత్వాన్ని నిలుపుకుంటూ సంతోషాన్ని స్వంతం చేసుకునే దిశలో ప్రతివారు పయనిస్తారు.

గౌరవప్రద జీవనం గడుపుతూ తనవారిని సంతోషపెడుతూ, ఇతరులకు సహాయపడడం, ఆర్తులకు అండగా నిలవడం మానవతాధర్మం. మానవతా విలువలు పెరగడానికి దోహదపడతాయి.

శారీరక, మానసిక వైకల్యంతో పుట్టిన బిడ్డల పరిస్థితి ఏమిటి? అంగ వైకల్యంగలవారికి, వారి కుటుంబాలకు శాపంగా పరిగణించాల్సిందేనా? అటువంటి బిడ్డలను కన్న తల్లితండ్రులు, కుటుంబసభ్యులు అండగా నిలబడడం మనం గమనిస్తూనే ఉన్నాము. శారీరక, మానసిక వైకల్యం గల బిడ్డలకు ఆనందాలు, ప్రకృతి అందాలకు పరవశించే అదృష్టం లేదా? అనుభూతులు పంచుకునే అవకాశాలు లేవా? జీవన కదనరంగంలో విజయదుందుభులు మ్రోగించలేరా? అందరిలా జీవించే అర్హత, అవకాశం ఉన్న వీరికి కుటుంబం, సమాజం, ప్రభుత్వపరంగా లభించే ప్రోత్సాహం, శిక్షణ, ఉపాధి అవకాశాలు, సౌకర్యాలు వంటి విషయాలలో అవగాహన, సహకారం అందరినుండి అందాలికదా!

అంగవైకల్యం, బుద్ధిమాంద్యంతో బాధపడే వారు, కనుచూపులేని వారు, వినికిడిశక్తి లేనివారు, మూగవారు, మానసికంగా రుగ్మతల తీవ్రతతో బాధపడేవారికి ఆత్మస్థైర్యం కలిగించడానికి వారు స్వేచ్ఛాజీవనం గడపడానికి శక్తినివ్వడానికి ప్రతివారు సహకరించవలసిన అవసరం ఎంతో ఉంది. ఇటువంటి బిడ్డల తల్లిదండ్రుల మనోభావాలు గుర్తించాలి. పెంపకంలో ఎదురయ్యే సమస్యలు, పరిష్కారాలు, మార్గాలు కనుగొనాలి.

అన్ని అవయవాలతో, సంపూర్ణంగా, ఆరోగ్యంగా ఉండేవారికి, అనాథలైన వారికి సేవలందించడంతో పాటు, అవయవ లోపాలతో జీవితాంతం బాధపడుతూ తమ వారికి, సమాజానికి భారం అని భావించబడే శారీరక, మానసిక వైకల్యం ఉన్నవారి విషయంలో స్పందించడం, స్నేహహస్తం అందించడం న్యాయంకదా?

మానవీయకోణంలో ఆలోచిస్తే శారీరక వైకల్యంతో, ప్రత్యేక అవసరం ఉన్న వారిని అందరూ గుర్తించడం సామాజిక అవసరం. ఎన్నో జీవితాలు. ఎన్నో చీకటికోణాలు. కుటుంబాలలో వెలితి, ఆత్మీయతాలోపం, సహనంతో వ్యవహరించలేని పరిస్థితి. అవహేళనలు. ప్రేమను పంచలేకపోవడం, నలుగురితో కలువలేని పరిస్థితులు వారి జీవితాలను వెంటాడుతూనే ఉంటాయి.

వికలాంగులైన వారికి చిన్నతనంనుండి పెంపకంలో ఎదురయ్యే సమస్యలు అనేకం. ఆత్మన్యూనతా భావంనుండి దూరంచేసి, సంపూర్ణ వ్యక్తిత్వంతో సమాజంలో అందరివలె రాణించేవిధంగా వారిని తీర్చిదిద్దే బాధ్యత తల్లిదండ్రులపైన ఉంటుంది. ఇటువంటి బిడ్డలను ప్రత్యేక అవసరాలున్న బిడ్డలు (Children with special needs) ఛాలెంజిడ్ చిల్డ్రన్‌గా భావిస్తాము. వ్యక్తులను సామర్థ్య లోపం ఉన్న అవయవాలున్నవారు (Disabled) గా గుర్తిస్తాము.

ప్రత్యేక అవసరాలున్న, శ్రద్ధ తీసుకోవలసిన పిల్లలు శారీరక వైకల్యం (Physically handicapped), మానసిక వైకల్యం(Mentally retarded) కలిగినవారుగా ఉంటారు. బిడ్డ ఎదుగుదలలో లోపాలు, ప్రవర్తనాలోపాలు, కనుచూపులేకపోవడం, వినికిడిలోపం, మాటలు రాకపోవడంవంటి విషయాలలో ప్రత్యేక శ్రద్ధ అవసరం. గర్భస్తకాలంలో సంక్రమించే లోపాలు, వ్యాధుల కారణంగా బిడ్డలు అంగవైకల్యంతో పుట్టవచ్చు. మాటలలో స్పష్టత లేకపోవడం, ప్రవర్తనాలోపాలు, మానసిక పరిస్థితిలో తేడాలు కనిపిస్తాయి. అనువంశికంగా కూడా కొన్ని తీవ్ర రుగ్మతలు చోటు చేసుకుంటాయి. పిండాభివృద్ధి దశలో మెదడు దెబ్బతినడం జరిగితే సంక్లిష్ట శారీరక కదలికలు, బలహీనత (సెరిబ్రల్ పాల్సి) సమస్యలు రావచ్చు. కండరాల సమస్యల తీవ్రత బిడ్డల మూడు సంవత్సరాల వయస్సులో ప్రధానంగా కనిపిస్తాయి. శారీరక, మానసిక పరిస్థితులపై ప్రభావం చూపే సమస్యలతో బాధపడుతుంటారు.

సెరిబ్రల్‌పాల్సి, డౌన్‌సిండ్రోము, ఆటిజం, లెర్నింగ్ డిసేబిలిటీస్, డెఫ్‌నెస్, అంధత్వం, మానసిక జబ్బులు, బిడ్డ అభివృద్ధిలో డిసేబిలిటిస్, స్పయినల్ బైఫిడా, మస్క్యులార్ డిస్ట్రెఫీ, అటెంక్షన్ డిఫిసిటీ, హైపర్ ఆక్టివిటీ డిసార్డర్ వంటి సమస్యలతో బాధపడే పిల్లల అవసరాలు గుర్తించాలి. (సాంకేతిక పదాల వివరణ కొరకు చివరి పేజీలు చూడండి)

సామర్థ్యలోపం ఉన్న పిల్లలలో ప్రవర్తనా సమస్యలు కుటుంబ సభ్యులకు, తల్లిదండ్రులకు తీవ్రవేదనకు కారణమవుతాయి. ఇటువంటి పిల్లలు సమస్యలు లేని పిల్లలతో పోల్చుకొని మనోనిబ్బరాన్ని కోల్పోయే ప్రమాద

మున్నది. ఈ పరిస్థితులలో ఈ బిడ్డలకు కావలసినది వారి అవసరాలను గుర్తించి ప్రత్యేక శ్రద్ధగా చూడడం. ఒంటరితనం పోగొట్టడం. వారిలో మనోనిబ్బరం కల్పించడం కుటుంబంలో అందరి బాధ్యత.

కొన్ని కుటుంబాలలో ఒకరి కంటే ఎక్కువ మానసిక, శారీరక వికలాంగులయిన పిల్లలుంటారు. ఒకటి కంటే ఎక్కువ సమస్యలతో బాధపడేవారుంటారు. ముఖ్యంగా మానసిక వికలాంగుల పరిస్థితులు ఏమిటి? సంవత్సరాల తరబడి అండగా నిలబడాలి. వారిలో మార్పులు రావు. వారికి చేసే సేవలు కొద్దికాలానికి పరిమితం కావు.

అనాథ శరణాలయాలలో పిల్లలు వదాన్యుల సహాయంతో చదువులు పూర్తిచేసి ఉద్యోగులుగా, ఉపాధితో స్వతంత్రంగా బ్రతుకగలుగుతారు. వారు తమలాంటి వారికి అండగా నిలబడాలి. ఆ కోణాన్ని వారెన్నడూ మరవరాదు. మానసిక వికలాంగులకు అవకాశాలు అరుదు. వారి ఆలనా పాలనా చూసే సంస్థలు, కుటుంబాలు ఆ భారం జీవితాంతం భరించవలసి ఉంటుంది. ఆ సేవలు అపరిమితం. శ్లాఘనీయం, హర్షణీయం. ఆ సేవలకు విలువ కట్టలేము. అటువంటి సంస్థలకు వదాన్యులు, సమాజం, ప్రభుత్వం, సహాయ సహకారాలు అందించాలి.

శారీరక వైకల్యం ఉన్నవారిలో కొంతమందికి బుద్ధిమాంద్యం, శారీరక వైకల్యం రెండూ ఉంటాయి. ఈ బహుళ సామర్థ్యలోపాలు వారి తల్లిదండ్రులను మరింత క్రుంగదీస్తాయి. పెంచేవారికి సమస్యాత్మకంగా పరిణమిస్తాయి. అయినా వారు ఆ పిల్లల బాధలు తమ బాధలుగా భావిస్తారు. వారిని కంటికి రెప్పలుగా కాపాడుకోవాలంటే ఎంతో సహనం, దయా గుణాలుండాలి.

ప్రత్యేక అవసరాలున్న బిడ్డలపట్ల తల్లిదండ్రులు వ్యవహరించే తీరు, వారి ఆలనా పాలన విషయంలో పడే శ్రమ అంతా ఇంతా కాదు. పిల్లల చేష్టలు చాలా ఇబ్బందిరకంగా ఉంటాయి. వారి సహనానికి పరిక్షలు పెడతారు. పిల్లల సంరక్షణకు సర్వశక్తులు ధారపోస్తారు. ఆ పిల్లలను

**End of Preview.**

**Rest of the book can be read @**

**http://kinige.com/kbook.php?id=1743**

* * *